సాక్షి
అనకాపల్లి
ఆదివారం : 28 : జూలై : 2024



శ్రావణమాసం పూజలు

విశాఖ: కనకమహాలక్ష్మి దేవస్థానంలో వచ్చే నెల 5 నుంచి శ్రావణలక్ష్మి ప్రత్యేక కుంకుమ పూజలు జరుపనున్నట్టు ఈవో తెలిపారు.



బయో కెమిస్ట్రీ జాతీయ సదస్సు

విశాఖ: సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాలలో బయో కెమిస్ట్రీపై రెండు రోజుల జాతీయ సదస్సు విజయవంతంగా ముగిసింది.



దేవమాత మహోత్సవాలు

విశాఖ: జ్ఞానాపురం సెయింట్ పీటర్స్ కెథడ్రిల్ చర్చి ఆధ్వర్యంలో దేవమాత మోక్షారోపణ మహోత్సవాలు ఆగస్టు 1 నుంచి నిర్వహించనున్నారు.

న్యూస్‌రీల్

31న డిప్లొమా స్పాట్ అడ్మిషన్లు

తుమ్మపాల : ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల రేబాక నందు 2024–25 విద్యాసంవత్సరంలో మిగిలి ఉన్న (డీసీఎంఈ, డీఈసీఈ) సీట్ల కోరకు ఈ నెల 31న స్పాట్ అడ్మిషన్ ప్రక్రియ నిర్వహిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ ఐ.వి.ఎస్.ఎస్.శ్రీనివాసరావు తెలిపారు. పాలిసెట్–2024 పరీక్ష రాసి సీటు రానివారు, సీటు వచ్చి కూడా ఏ కళాశాలలో చేరని విద్యార్థులు ఈ నెల 30న కళాశాలలో నేరుగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. పదో తరగతి మార్కుల లిస్ట్, పాలిసెట్ ర్యాంక్ కార్డు, కుల ధ్రువీకరణ సర్టిఫికేట్, టీసీ, 4 నుంచి 10వ తరగతి వరకు స్టడీ సర్టిఫికేట్, ఆధార్ కార్డు, పాలిసెట్ హాల్ టికెట్ ఒరిజినల్స్‌తో అడ్మిషన్ ప్రక్రియకు హాజరు కావాలన్నారు. మెరిట్ ఆధారంగా సీట్లు కేటాయించడం జరుగుతుందన్నారు. సీటు వచ్చిన విద్యార్థులు రూ.6వేలు తక్షణమే చెల్లించాలన్నారు. మరిన్ని వివరాలకు ఫోన్ నెం .9441346598 కు సంప్రదించాలన్నారు. స్పాట్ అడ్మిషన్ ద్వారా సీటు పొందిన విద్యార్థులకు ఎటువంటి ప్రభుత్వ రాయితీలు వర్తించవన్నారు.

ప్రొటోకాల్ పక్కనపెట్టి..



పుస్తకాలు పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకుడు

కోటవురట్ల: అధికారులు అధికార పార్టీకి సేవకులుగా మారిపోయారు. ప్రజాప్రతినిధులను పక్కనపెట్టి అధికార పార్టీ నాయకులతో కార్యక్రమాలను యథేచ్ఛగా నిర్వహిస్తున్నారు. ప్రొటోకాల్‌పై వివాదం నెలకొన్నప్పటికీ అధికారులు మాత్రం జంకకుండా ప్రభుత్వ కార్యక్రమంతో సంబంధం లేని టీడీపీ నాయకులతో చేయిస్తున్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం పుస్తకాల పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జెడ్పీటీసీ, ఎంపీపీ, వైస్ ఎంపీపీ, ఎంపీటీసీ, సర్పంచ్ లేకుండా టీడీపీ నాయకులతో పుస్తకాల పంపిణీ చేయించారు. తరచూ ఇదే తంతు కొనసాగుతుండడంతో అధికారుల తీరుపై విమర్శలు వస్తున్నాయి. ప్రిన్సిపాల్ డా.ఎ.ఆర్.టి.సుజాత, లెక్చరర్లు పాల్గొన్నారు.

SUNDAY SPECIAL

■ గోరింటా పండింది..!

అతివల అరచేత... అందాల అరుణోదయం

- ఇంటింటా గోరింట పంట
- ఆషాఢమాసంలో సందడే సందడి
- పూర్వ సంప్రదాయాన్ని కొనసాగిస్తున్న మహిళలు, విద్యార్థినులు
- విద్యాసంస్థలు, అపార్టుమెంట్లు, గ్రామాల్లో ప్రత్యేక సంబరాలు





'గోరింట పూసింది కొమ్మ లేకుండా.. మురిపాల అరచేత మొగ్గ తొడిగింది'.. అన్నాడో సినీ కవి. ఆషాఢం వచ్చిందంటే చాలు.. గోరింటాకు గుర్తుకొస్తుంది. అతివలు అరచేతికి గోరింట పెట్టుకుని మురిసిపోతుంటారు. కుటుంబాలు కలివిడిగా ఉంటూ, బంధాలు బలోపేతం చేసుకునే వేడుకగా దీన్ని పూర్వీకులు నిర్వచిస్తారు. తెలుగు సంప్రదాయంలో భాగమైన ఈ వేడుకలో ఆరోగ్య సూత్రాలెన్నో దాగి ఉన్నాయి. ఎన్నో ఔషధ గుణాలున్న గోరింటాకు వేడుకలు గ్రామీణ జిల్లాలో ఉత్సాహంగా సాగుతున్నాయి.

సాక్షి, అనకాపల్లి :

తెలుగు లోగిళ్లలో పండుగ అయినా, పబ్బమైనా అమ్మాయిల చేతులు, కాళ్లకు గోరింటాకు తప్పనిసరి. **పెళ్లికాని యువతి చేతికి గోరింటాకు** ఎర్రగా పండి**తే మంచి భర్త వస్తాడని..గర్భిణుల** అరచేతులు ఎర్రగా **మారితే కట్టుకున్నవాడికి చాలా** ప్రేమ ఉన్నట్టు **అని చమత్కరిస్తారు.** ఆడపడుచుల**ంతా** ఒక్కచోట **చేరి సంబరంగా** గో**రింటాకు** నూరి చేతుల **నిండా** పెట్టుకుంటూ **కబుర్లు** చెబుతూ తెగ **సందడి** చేస్తారు. **ఆషాఢ** మాసంలో **గోరింటాకు పెట్టుకుంటే** రుతువు మారిన వేళ కాళ్లు, చేతులు, గోళ్లు శుభ్రపడతాయని, రోగ నిరోధకంగా పనిచేయడంతో అంటువ్యాధులను కూడా దూరం చేస్తుందని వైద్యులు సైతం చెబుతున్నారు. ఈ ఆషాఢంలో మహిళలు, యువతులు, చిన్నారులు, విద్యార్థినుల చేతులు గోరింటాకుతో కళకళలాడుతున్నాయి. ఒకరికొకరు పోటీపడి మరీ గోరింటాకు పెట్టుకుంటున్నారు. విద్యాసంస్థలు, అపార్టుమెంట్లు, గ్రామాల్లో ప్రత్యేక సంబరాలే జరుగుతున్నాయి.





సంప్రదాయం... ప్రకృతి హితం

ప్రకృతి హితమైన గోరింటాకు వల్ల ఎన్నో ప్రయోజనాలున్నాయని నిపుణులు చెబుతున్నారు. గ్రీష్మ రుతువు చివర వర్ష రుతువు ప్రారంభానికి మధ్యలో ఆషాఢం వస్తుంది. ఈ సమయంలో మన శరీరం వేడితో కూడుకుని ఉంటుంది. ఆషాఢంలో బయటి **వాతావరణం చల్లబడుతుంది. ఈ కారణంగా గోరింటాకును అరచేతుల్లో ధరిస్తే శరీరంలోని వేడి బయట చల్లబడిన వాతావరణానికి విరుద్ధంగా తయారవుతుంది. చర్మ సమస్యలు కూడా దరిచేరవు. ఎన్నో ఔషధ లక్షణాలు గల ఈ గోరింటాకు** అతివలకు అందాన్ని మరింత ఇనుమడింపజేస్తుంది. గోరింటాకు చేతులు, పాదాలకు పెట్టుకుంటే శరీరంలోని వేడిని, వాతాన్ని తగ్గిస్తుందని ఆయుర్వేద వైద్యులు పేర్కొంటున్నారు. కొన్ని రకాల ఫంగల్ ఇన్‌ఫెక్షన్‌కు ఇది మందులా పనిచేస్తుంది. సెగగెడ్డలు వచ్చి ఇబ్బంది పెడుతుంటే ఈ ఆకు నూరి పెట్టుకుంటే అవి పగిలిపోతాయి. పుండు త్వరగా మానిపోతుంది. తలకు కూడా ఈ పేస్టు రాసుకుంటే వెంట్రుకలు బాగా పెరుగుతాయి. చుండ్రు సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది.



పండిన గోరింటాకుతో మహిళల సందడి

ఆరోగ్యకరమైన ఆచారం..

గోరింటాకు చేతులకు పెట్టుకోవడం పూర్వం నుంచి వస్తున్న ఆచారం. గోరింటాకులో మంచి ఔషధ గుణాలున్నాయి. ఇది సంప్రదాయం మాత్రమే కాకుండా వాతావరణంలో జరుగుతున్న మార్పుల వల్ల కలిగే శరీర రుగ్మతలను తొలగించే చక్కటి ఔషధం కూడా. అందుకే ఆషాఢంలో గోరింటాకు తప్పకుండా పెట్టుకుంటా. మా విద్యార్థులకు కూడా గోరింటాకు పెట్టుకోమని ప్రోత్సహించడం ద్వారా మన సంస్కృతీ, సంప్రదాయాలను వారికి తెలియజేస్తున్నాను. –జాహ్నవి, తెలుగు అధ్యాపకురాలు, యలమంచిలి

అమ్మమ్మ చెప్పిన మాట...

ఊహ తెలిసిన నుంచి ప్రతి ఆషాఢమాసంలో గోరింటాకు పెట్టుకుంటున్నా. ఆషాఢం వచ్చిందంటే మా ఇంట్లో, చుట్టుపక్కల బంధువుల ఇళ్లలో గోరింటాకు పెట్టుకుంటూ సరదాగా గడుపుతాం. ప్రస్తుత కాలంలో కోన్లు అందుబాటులోకి వచ్చినా ఆషాఢంలో మాత్రం గోరింటాకు పెట్టుకుంటేనే ఆనందంగా ఉంటుంది. గోరింటాకు పెట్టుకుంటే చర్మవ్యాధులు రావని మా అమ్మమ్మ చెప్పింది.

–కర్రి మానస, డిగ్రీ విద్యార్థిని, కట్టుబోలు, రాంబిల్లి మండలం

అందం..ఆనందం

మా ఇంట్లో శుభకార్యాలకు తప్పనిసరిగా గోరింటాకు పెట్టుకుంటాం. ఆషాఢ మాసంలో ప్రతి ఏటా గోరింటాకు పెట్టుకుని ఎర్రగా ముద్ద మందార రంగులో పండిన అరచేతులు చూస్తే ముచ్చటేస్తుంది. మంగళవారం మేం చదివే కళాశాలలో గోరింటాకు సంబరాలు చేసుకున్నాం. మా స్నేహితులు కూడా గోరింట పేస్టు తెచ్చి అందరం సరదాగా కబుర్లు చెప్పుకుంటూ గోరింట పెట్టుకుని ఆనందించాం. ఎర్రగా మారిన అరచేతుల ఫొటోలు తీసి సామాజిక మాధ్యమాల్లో పంపించుకున్నాం. –హేమలత, ఇంటర్ విద్యార్థిని,కొత్తూరు,రాంబిల్లి మండలం

దర్శిని కుటుంబానికి జగనన్న భరోసా

దర్శిని కుటుంబమంటే ఎందుకంత కక్ష.. కుమార్తె హత్యతో పుట్టెడు దుఃఖంలో ఉంటే చంద్రబాబు ప్రభుత్వానికి ఎందుకంత వివక్ష.. కనీసం పరామర్శించకపోగా, మానవత్వంతో ఆదుకున్న పాపానపోలేదు. ఈ తరుణంలో నేనున్నానంటూ మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రూ.5 లక్షల సాయం అందించి అండగా నిలిచారు.



దర్శిని కుటుంబానికి రూ.5 లక్షల చెక్కు అందజేస్తున్న డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమారవర్మ



వైఎస్సార్‌సీపీ నాయకులు ఇచ్చిన చెక్కుతో దర్శిని కుటుంబ సభ్యులు

- పార్టీ తరఫున రూ.5 లక్షల అందజేత
- పట్టించుకోని కూటమి ప్రభుత్వం
- కనీసం పరామర్శించని హోం మంత్రి, కూటమి పెద్దలు

యలమంచిలి రూరల్: అధికారం ఉన్నా.. లేకపోయినా తమదెప్పుడూ ప్రజాపక్షమే అని వైఎస్సార్ సీపీ నిరూపించుకుంది. ఇటీవల రాంబిల్లి మండలం కొప్పుగుండుపాలెంలో 9వ తరగతి విద్యార్థిని బద్ది దర్శినిని ప్రేమోన్మాది కడతేర్చిన సంగతి తెలిసిందే. ఇంత జరిగినా అధికార పార్టీ పట్టించుకోలేదని, కనీసం పక్క నియోజకవర్గానికి చెందిన హోంమంత్రి వంగలపూడి అనిత బాధిత కుటుంబాన్ని పరామర్శించకపోవడం దారుణమని పలువురు ఆక్షేపిస్తున్నారు. ప్రేమోన్మాది చేతిలో తమ గారాల పట్టి హత్యకు గురి కావడంతో ఆ తల్లిదండ్రులు తల్లడిల్లిపోయారు. తమకు దిక్కెవరంటూ మనోవేదన చెందుతున్నారు. ఇటువంటి సమయంలో తానున్నానంటూ వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అండగా నిలిచారు. ఆయన ఆదేశాల మేరకు పార్టీ అధిష్టానం రూ.5 లక్షల సాయం అందజేసింది. బాధిత కుటుంబానికి ఆర్థిక సాయంతోపాటు మనోధైర్యం ఇచ్చేలా మాజీ ఎమ్మెల్యే కన్నబాబురాజు, సుకుమారవర్మ చొరవ తీసుకున్నారు. ఎన్నికలకు ముందు ఎన్నో మాటలు చెప్పిన కూటమి నాయకులు ఒక బాలిక దారుణ హత్యకు గురైతే కనీసం పట్టించుకోకపోవడం దురదృష్టకరమని ప్రజా సంఘాలు సైతం దుమ్మెత్తిపోస్తున్నాయి.

జగనన్నకు రుణపడి ఉంటామన్న దర్శిని కుటుంబీకులు

పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు బాలిక తల్లిదండ్రులు బద్ది వెంకటరమణ, బద్ది వరలక్ష్మి, సోదరుడు బద్ది జగదీష్‌లకు రూ.5 లక్షల చెక్కును శుక్రవారం యలమంచిలి పార్టీ కార్యాలయంలో పార్టీ సీనియర్ నేత, డీసీసీబీ మాజీ చైర్మన్ ఉప్పలపాటి సుకుమారవర్మ(తేజ) అందజేశారు. యలమంచిలి ఎంపీపీ బోదెపు గోవింద్, రాంబిల్లి జెడ్పీటీసీ ధూళి నాగరాజు, మాజీ జెడ్పీటీసీ బొద్దపు ఎర్రయ్యదొర, మున్సిపల్ వైస్ చైర్మన్ అర్రెపు సత్యగుప్తా, మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు రాపేటి సంతోష్, దూది నర్సింహమూర్తి, పిట్టా సత్తిబాబు, వైఎస్సార్ సీపీ నాయకులు పిల్లా త్రినాథరావు, కొల్లి త్రినాథ్, మరిసా అప్పారావు, యడ్ల వాసు, శ్రీనుబాబు, బద్ది హరిబాబు, పిన్నమరాజు కిశోర్‌రాజు, నీరుకొండ వెంకట సూర్యనారాయణ మాస్టారు, కొవిరి రామకృష్ణల సమక్షంలో చెక్కు ఇచ్చారు. తమ పరిస్థితిని గుర్తించి ఆదుకున్న మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి తామెప్పటికీ రుణపడి ఉంటామని బాధిత కుటుంబం చెబుతోంది.

బాధిత కుటుంబాన్ని ఆదుకోని ప్రభుత్వం

విద్యార్థిని దారుణ హత్యకు గురైన విషయంలో కూటమి ప్రభుత్వం తమకేమీ పట్టనట్టు వ్యవహరించింది. పుట్టెడు దుఃఖంలో ఉన్న బాధిత కుటుంబాన్ని పరామర్శించడం గానీ ఆర్థికంగా ఆదుకోవడంగానీ చేయలేదు. దీనిపై అన్ని వర్గాల నుంచి విమర్శలొచ్చినా స్పందించలేదు.

పోలీసుల నిర్లక్ష్యం మా కుమార్తె బలి

ప్రేమోన్మాది నుంచి ప్రాణహాని ఉందని రాంబిల్లి పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడం వల్లే తమ కుమార్తె హత్యకు గురైందని దర్శిని తల్లిదండ్రులు వెంకటరమణ, వరలక్ష్మి ఆరోపించారు. వైఎస్సార్ సీపీ నాయకులు పరామర్శిస్తూ ధైర్యం కోల్పోయిన తమకు అండగా నిలిచారన్నారు.

29న సినారె పురస్కారాలు

విశాఖ: ప్రముఖ సినీ రచయిత డాక్టర్ సి.నారాయణరెడ్డి జయంతి సందర్భంగా ఈ నెల 29వ తేదీన ఆత్రేయ కళాపీఠం ఆధ్వర్యంలో సినారె పురస్కారాల ప్రదానోత్సవం నిర్వహించనున్నామని కళాపీఠం ప్రధాన కార్యదర్శి గంటి మురళి తెలిపారు. కార్యక్రమ పోస్టర్‌ను శనివారం శివాజీపాలెంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన వేదిక కేంద్రంలో ఆ రోజు సాయంత్రం 6.30 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. న్యూ రోషన్‌లాల్ ఆర్కెస్ట్రా ఆధ్వర్యంలో నిర్వహించే సంగీత విభావరిలో సినారె కలం నుంచి జాలువారిన గీతాలను ఆలపిస్తారని తెలియజేశారు.

ఇంటర్మీడియట్ విద్యార్థినిపై లైంగిక దాడి

అనకాపల్లి: రాంబిల్లిలో బాలికను హత్య చేసిన ఘటన మరువక ముందే ఇంటర్మీడియట్ విద్యార్థినిపై లైంగిక దాడి జరిగింది. తొలుత మిస్సింగ్ కేసుగా భావించారు. తర్వాత అత్యాచారం జరిగినట్టు గుర్తించారు. ఈనెల 25వ తేదీ నుంచి తన కుమార్తె కనిపించడం లేదని 26న అనకాపల్లి చదువువారి వీధికి చెందిన వ్యక్తి ఫిర్యాదు చేశారు. 24 గంటల్లోనే పట్టణ పోలీసులు బాలికను అప్పగించడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. విద్యార్థిని ఇచ్చిన సమాచారం మేరకు ఆరుగురు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు. తొలుత మిస్సింగ్ కేసు నమోదు చేసిన పోలీసులు బాధితురాలు చెప్పిన వివరాల ప్రకారం ఆమెను కిడ్నాప్ చేసి ఆరుగురు అత్యాచారానికి పాల్పడినట్లు కేసును మార్పు చేశారు. పట్టణ సీఐ శంకరరావు చెప్పిన వివరాల ప్రకారం.. విద్యార్థిని ఈ నెల 25న ఎస్.రాయవరం మండలం ధర్మవరం అగ్రహారానికి చెందిన స్నేహితుడు, మరో యువకుడితో ద్విచక్రవాహనంపై సింహాచలం దర్శనానికి వెళ్లింది. తిరిగివస్తున్న సమయంలో అనకాపల్లి మండలం శంకరం గ్రామం వద్ద .. కొత్తూరుకు చెందిన తేజసాయి కుమార్, అతని స్నేహితులు అభిలాష్, డి.శంకర్, ఎస్.పవన్, ఎం.హరీష్, రామ్‌కాంతారామ్‌లు అడ్డగించడంతో విద్యార్థిని పక్కనే ఉన్న ఏలేరు కాలువలో దూకింది. తేజసాయికుమార్ ఆమెను కాలువలో నుంచి బయటకు తీసి ఉడ్‌పేటలో ఒక ఇంటిలో ఉంచి అత్యాచారానికి పాల్పడ్డాడు. ఆమె మరుసటిరోజు అక్కడ నుంచి తప్పించుకొని కూండ్రంలో ఉన్న తన స్నేహితురాలు ఇంటికి వెళ్లింది. స్నేహితురాలు బాధితురాలిని తల్లిదండ్రులకు అప్పగించింది. పోలీసులు.. విద్యార్థిని ఇచ్చిన ఫిర్యాదు మేరకు శనివారం తేజసాయికుమార్‌పై కిడ్నాప్, అత్యాచారం కేసు నమోదు చేసి, మిగిలిన ఐదుగురిని కూడా అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచగా 14 రోజుల రిమాండ్ విధించారు.

అన్నదాతకు పెట్టుబడి సాయం ఎప్పుడు?

- గత ప్రభుత్వ హయాంలో ఈపాటికే రైతు భరోసా అందింది
- నకిలీ విత్తనాలపై మండిపడ్డ జెడ్పీ వైస్ చైర్మన్, జెడ్పీటీసీ సభ్యులు
- యలమంచిలి ఎమ్మెల్యే వ్యాఖ్యలకు ఘాటుగా బదులిచ్చిన జెడ్పీటీసీలు
- దీంతో కాసేపు సభ రసాభాస.. వాడీవేడిగా జిల్లా పరిషత్ సమావేశం

సాక్షి, విశాఖపట్నం: 'ఖరీఫ్ సీజన్ నాటికి వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో పెట్టుబడికి వైఎస్సార్ రైతు భరోసా అందింది. పంటల బీమా సౌకర్యం కల్పించారు. ప్రభుత్వం ఏర్పడి 45 రోజులు గడిచిపోయింది. ఇప్పటికీ ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీపై ఉలుకూ..పలుకూ లేదు.. ప్రభుత్వం సరఫరా చేసిన నకిలీ విత్తనాలతో రైతులు నిండా మునిగిపోయారు. రాజకీయాలు మాని.. ప్రజలు సమస్యలు, రైతుల శ్రేయస్సుపై దృష్టి పెట్టండి.' అంటూ జెడ్పీ వైస్‌చైర్మన్ గిరిబాబు, బుచ్చెయ్యపేట జెడ్పీటీసీ సభ్యుడు రాంబాబు ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇసుక ఉచితమని చెప్పి.. డబ్బులు ఎందుకు వసూళ్లు చేస్తున్నారని ఎమ్మెల్సీ వరుదు కల్యాణి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ సమావేశం విశాఖలోని జెడ్పీ కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర అధ్యక్షతన వాడీవేడిగా సాగింది. ముందుగా మహాత్మా గాంధీ చిత్రపటానికి జెడ్పీ చైర్‌పర్సన్, సీఈవో పోలినాయుడు, జిల్లా అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తొలుత అజెండాను సీఈవో చదివి వినిపించారు. ఈ సందర్భంగా పలు శాఖలపై చర్చించారు. అజెండాలో 156 అంశాలు చేర్చినప్పటికి.. ప్రధానంగా వ్యవసాయం, సీజనల్ వ్యాధులు, ఇసుక పాలసీ, పర్యాటకం, విద్యావ్యవస్థపై చర్చ సాగింది. సమావేశం ప్రారంభమైన కొద్ది సేపటికి యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ గత ప్రభుత్వంపై విమర్శలు చేయగా.. జెడ్పీ వైస్ చైర్మన్ గిరిబాబు, జెడ్పీటీసీ సభ్యుడు రాంబాబు తిప్పికొట్టారు. గత ప్రభుత్వం చేసిన అప్పుల కారణంగానే నిధులు కొరత వచ్చిందని ఎమ్మెల్యే మాట్లాడగా.. వారు జోక్యం చేసుకుని రాజకీయాలు మాని.. ప్రజా సమస్యల పరిష్కారం, రైతుల శ్రేయస్సు కోసం మాట్లాడితే మంచిదని బదులిచ్చారు. దీంతో ఇరువర్గాల మధ్య కొంత సేపు వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ క్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ వేదికపై నుంచి దిగి వచ్చి సభ్యులను వారించే ప్రయత్నం చేశారు. ఇరువర్గాలు వెనక్కి తగ్గకపోవడంతో.. సమావేశానికి అంతరాయం కలిగించాలనుకుంటే బయటకు వెళ్లిపోవచ్చని ఆగ్రహం వ్యక్తం చేశారు.

నాణ్యత లేని విత్తనాల సరఫరా

'ఖరీఫ్ సీజన్ ప్రారంభమైంది.. వర్షాలు విస్తృతంగా కురుస్తున్నాయి. రైతులు వరినాట్లకు సిద్ధంగా ఉన్నారు. కానీ ప్రభుత్వం నాణ్యత లేని విత్తనాలు సరఫరా చేస్తోంది. పొల్లు విత్తనాలు ఇచ్చారు' అంటూ అల్లూరి జిల్లా జెడ్పీటీసీ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. నష్టం వాటిల్లిన రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని కొయ్యూరు జెడ్పీటీసీ సభ్యుడు వారనూకరాజు డిమాండ్ చేశారు. విపత్తుల నుంచి రైతులను కాపాడేందుకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఉచితం బీమా కల్పించిందని, ప్రస్తుత ప్రభుత్వం మాత్రం ఈ–క్రాప్‌పై స్పష్టత ఇవ్వలేదన్నారు. ఈ–క్రాప్ నమోదు చేసి ప్రీమియం ప్రభుత్వం చెల్లించాలన్నారు. ఈ–క్రాప్ నమోదు చేసుకోకుంటే ధాన్యం కొనుగోలు చేపట్టరని ఎమ్మెల్సీ కల్యాణి, ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం అన్నారు. అయితే ఈ–క్రాప్‌పై ప్రభుత్వం నుంచి ఎటువంటి మార్గదర్శకాలు లేవని అధికారులు తెలిపారు. అరకు ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రజాప్రతినిధుల పట్ల వైద్యాధికారులు మర్యాద లేకుండా వ్యవహరిస్తున్నారని ఎమ్మెల్యే మత్స్యలింగం ఆగ్రహం వ్యక్తం చేశారు. సీజనల్ వ్యాధుల పట్ల వైద్యాధికారితో మాట్లాడాలని వస్తే తనకు ఎదురైన అనుభవం ఇదన్నారు.



జెడ్పీ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ జె.సుభద్ర, చిత్రంలో విశాఖ, అనకాపల్లి, అల్లూరి జిల్లా కలెక్టర్లు, జెడ్పీ సీఈఓ



ఎమ్మెల్యే విజయకుమార్ వ్యాఖ్యలను ఖండిస్తున్న జెడ్పీ వైస్ చైర్మన్ గిరిబాబు, బుచ్చెయ్యపేట జెడ్పీటీసీ రాంబాబు

ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలందించాల్సిన బాధ్యత వైద్యాధికారులపై ఉందని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సూపర్ సిక్స్ అమలుపై భయమేస్తోందని చెప్పడం వల్ల ఆ పథకాలు అందుతాయా? లేదా అనే ఆందోళనలో ప్రజలు ఉన్నారని జెడ్పీ వైస్ చైర్మన్ గిరిబాబు అన్నారు.

పాఠశాలల్లో గంజాయిపై ప్రత్యేక నిఘా

విద్యా, వైద్య, వ్యవసాయ రంగాల్లో సేవలను మరింత విస్తృతం చేయాలని చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర అధికారులను ఆదేశించారు. చిన్నారుల భవిష్యత్‌కు భరోసా ఇవ్వాలని, పాఠశాలల్లో గంజాయి వినియోగంపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని సూచించారు. ఎప్పటికప్పుడు పారిశుధ్య చర్యలు చేపట్టాలని, ఫ్రై డే డ్రైడే కచ్చితంగా పాటించాలన్నారు.

సమావేశంలో ముఖ్యాంశాలు

- ఇటీవల మృతి చెందిన రావికమతం జెడ్పీటీసీ సభ్యురాలు తలారి రమణమ్మకు సభ్యులు సంతాపం తెలిపి.. ఆమె సేవలను గుర్తు చేసుకున్నారు.
- నూతన ఎమ్మెల్యేలను జెడ్పీ చైర్‌పర్సన్, కలెక్టర్లు, జెడ్పీటీసీ సభ్యులు ఘనంగా సత్కరించారు.
- ఏపీ మినిస్టీరియల్ రూల్స్ ప్రకారం జెడ్పీ పరిధిలోని జూనియర్ అసిస్టెంట్ కమ్ క్లర్క్, టైపిస్ట్ కమ్ క్లర్క్ పేర్లను జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్‌గా, సీనియర్ అసిస్టెంట్ పేరును సీనియర్ ఆఫీస్ అసిస్టెంట్‌గా మార్పు చేసినట్లు సీఈవో వెల్లడించారు.
- జెడ్పీ పరిధిలోని ఏడు స్థాయీ సంఘాలకు నూతన సభ్యులను ఎంపిక చేస్తూ చైర్‌పర్సన్ ప్రతిపాదనలు చేయగా.. సభ్యులందరూ ఆమోదించారు.
- మూడు జిల్లాల కలెక్టర్లు ఎం.ఎన్ హరేందిర ప్రసాద్, విజయకృష్ణన్, దినేష్‌కుమార్, ఎమ్మెల్యేలు మత్సరాస విశ్వేశ్వరరాజు, బండారు సత్యనారాయణమూర్తి, కె.ఎస్.ఎన్.ఎస్.రాజు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోడవరం బుడతడు


ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్ వారి పతకంతో చిన్నారి

చోడవరం రూరల్: అందరిలా కాకుండా ఓ చిన్నారి అద్భుత జ్ఞాపకశక్తి, వేగంతో రికార్డులను సృష్టిస్తూ అందరితో ఔరా అనిపించుకుంటున్నాడు. చోడవరానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీరులైన అలవల మానస, సత్యప్రసాద్‌ల కుమారుడైన ఆష్మాన్‌రామ్ అనే ఐదేళ్ల బుడతడు లింగాష్టకాన్ని కేవలం 57 సెకండ్ల వ్యవధిలో ఆలపించి ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం దక్కించుకున్నాడు. గత రికార్డు ఒక నిమిషం 15 సెకండ్లు కాగా, అంతకన్నా తక్కువ సమయంలోపే పూర్తి చేసి రికార్డు బ్రేక్ చేసి, వెండి పతకం, పెన్, బుక్‌లతోపాటు ప్రశంసాపత్రాన్ని అందుకున్నాడు. ఈమేరకు ఆ సంస్థ నుంచి శనివారం సమాచారం అందింది. రెండున్నరేళ్ల వయసులో 110 దేశాల జాతీయ పతాకాలను గుర్తించి దేశాల పేర్లను వల్లె వేయడం ద్వారా ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకుని బంగారు పతకాన్ని, ధ్రువీకరణ పత్రాన్ని అందుకున్నాడు. తల్లిదండ్రులు ఈ చిన్నారితో నిహి రామ్ టైమ్స్ అనే యూ ట్యూబ్ చానల్‌ను నడుపుడుతుండడం విశేషం.

పర్యాటక వ్యవస్థాపకాభివృద్ధిపై సదస్సు

విశాఖ సిటీ: ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో ఆగస్టు 6 నుంచి 9వ తేదీల్లో పర్యాటక వ్యవస్థాపకత అభివృద్ధిపై సర్టిఫికెట్ కోర్సు నిర్వహిస్తున్నట్లు ఫ్యాప్సీ కార్యదర్శి పి.వైదేహి తెలిపారు. ట్రావెల్, టూరిజం రంగంలో ఉన్న అవకాశాలను ఈ కోర్సులో వివరించనున్నట్లు చెప్పారు. ఈ రంగంలో ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ఉండడంతో గణనీయమైన అభివృద్ధిని నమోదు చేస్తోందన్నారు. పర్యాటక రంగంలో ఉపాధి అవకాశాలు సృష్టించుకోవడంలో ఈ కోర్సు దోహదపడుతుందని సూచించారు.

నేడు పెద్దేరు జలాశయం సాగునీరు విడుదల

మాడుగుల: అత్యంత జలవనరులు గల పెద్దేరు జలాశయం నుంచి ఆదివారం ఉదయం సాగునీరు విడుదల చేయనున్నామని జలాశయం జేఈ సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యుడు బండారు సత్యనారాయణ మూర్తి, ఎంపీపీ తాళ్లపురెడ్డి వెంకట రాజారామ్, మాజీ ఎంపీపీ పుప్పాల అప్పలరాజు హాజరు కానున్నారన్నారు.

ఆలయాల భూముల పరిరక్షణకు చర్యలు

- దేవదాయ ధర్మాదాయ శాఖ ఎగ్జిక్యూటివ్ అధికారి దివ్యతేజ
- బ్రహ్మానంద ఆశ్రమం భూములు వేలం పాట 2,95,500లకు ఖరారు


వేలం పాట నిర్వహిస్తున్న దేవదాయ ధర్మాదాయ శాఖ ఎగ్జిక్యూటివ్ అధికారి దివ్యతేజ

నాతవరం: దేవాలయాల ఆస్తులు, భూములను పరిరక్షించేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్టు నర్సీపట్నం డివిజన్ దేవదాయ ధర్మాదాయశాఖ ఎగ్జిక్యూటివ్ అధికారి కె.దివ్యతేజ తెలిపారు. మండలంలో ఎం.బెన్నవరంలో రామాలయం వద్ద బ్రహ్మానంద ఆశ్రమానికి చెందిన భూమిని కౌలుకు ఇచ్చేందుకు శనివారం బహిరంగ వేలం పాట నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ నాతవరం మండలం ఎం.బెన్నవరంలో నర్సీపట్నం మండలం బలిఘట్టం సమీపంలో గల బ్రహ్మానంద ఆశ్రమానికి సంబంధించిన సుమారు 48 ఎకరాలు 30 సెంట్ల భూమి ఉందన్నారు. ఆ భూమిని కౌలుకు ఇచ్చేందుకు బహిరంగ వేలంపాట నిర్వహించినట్టు చెప్పారు. మొత్తం 22మంది పాటదారులు పాల్గొనగా తాండవ గ్రామానికి చెందిన రాచ మడుగులు విశ్వేశ్వరరాజు అధికంగా రూ.2,95,500లకు పాట పాడడంతో ఆయనకు ఖరారు చేశామన్నారు. 2024 నుంచి 2030 వరకు ఆరేళ్ల పాటు కౌలుకు ఇచ్చేందుకు వేలం వేశామన్నారు.

పాట ఖరారైన నాటి నుంచే పాట దారుడు భూమిని సాగుచేసుకోవచ్చని చెప్పారు. ఈకార్యక్రమంలో యలమంచిలి దేవదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరాజు, నర్సీపట్నం సెక్టారు అధికారి రామకృష్ణ, బ్రహ్మానంద ఆశ్రమం ఆలయ కమిటీ చైర్మన్ శిరుసుపల్లి శేఖర్, ఎం.బెన్నవరం ఎంపీటీసీ సభ్యుడు తమరాన లోవకృష్ణ, మెట్టపాలెం సర్పంచ్ కూండ్రపు అర్జున, నాతవరం మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ రజాక్, వీఆర్వో బాబు తదితరులు పాల్గొన్నారు.

వివాదాస్పదంగా మారిన ఆక్రమణ తొలగింపు

నర్సీపట్నం: మున్సిపల్ స్టేడియం వద్ద ఆక్రమణ తొలగింపు వివాదాస్పదంగా మారింది. మెయిన్ రోడ్డు విస్తరణలో భాగంగా గతంలో షాపులను తొలగించారు. ఆ దుకాణాల్లో ఉండే ఫ్యాన్సీ సామగ్రి వ్యాపారి కోదండ తొలగించిన దుకాణం స్థలంలో టార్పాలిన్లతో తాత్కాలికంగా దుకాణం ఏర్పాటు చేసుకుని వ్యాపారం చేసుకుంటున్నాడు. తాత్కాలిక దుకాణం ముందు రేకులను ఏర్పాటు చేయడంతో మున్సిపల్ అధికారులు అభ్యంతరం తెలిపారు. అయినప్పటికీ రేకులు తీయకపోవడంతో పోలీసులు సహకారంతో వాటిని తొలగిస్తుండగా వ్యాపారి, కుటుంబ సభ్యులు అడ్డుకున్నారు. సీఐ హరి, ఎస్ఐలు, టౌన్ ప్లానింగ్ అధికారులు.. వ్యాపారి మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. షాపులో సామగ్రి వర్షానికి తడిసిపోకుండా ఉండేందుకు రేకులు వేసుకుంటే టీపీవో వెంకటేశ్వరరావు తనను రూ.50 వేలు డిమాండ్ చేశాడని, ఇవ్వకపోవడంతో పోలీసులను తీసుకువచ్చి తొలగిస్తున్నాడని వ్యాపారి ఆరోపించాడు. అయినప్పటికీ అధికారులు దుకాణానికి ఆనుకుని ఏర్పాటు చేసిన రేకులను తొలగించారు.

డిసెంబర్ 8, 9 తేదీల్లో సీపీఎం జిల్లా మహా సభలు


సమావేశంలో మాట్లాడుతున్న లోకనాథం

అనకాపల్లి: సీపీఎం జిల్లా ప్లీనం సమావేశాలు డిసెంబర్ 8,9 తేదీల్లో నర్సీపట్నంలో నిర్వహించనున్నట్టు ఆపార్టీ జిల్లా కార్యదర్శి కె.లోకనాథం తెలిపారు. స్థానిక దొడ్డిరామునాయుడు భవనంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.కోటేశ్వరావు అధ్యక్షతన శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధిహామీ పథకం కూలీల బకాయిలను ప్రభుత్వం తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. చట్టం ప్రకారం చేసిన పనికి రెండు వారాల్లోగా కూలి చెల్లించాల్సిఉందని, పది వారాలు దాటినా కేంద్ర ప్రభుత్వం చెల్లించకపోవడంతో ఆ కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాయని చెప్పారు. జిల్లాలో ఉపాధి కూలీలకు రూ.40 కోట్లకు పైగా చెల్లించాల్సిఉందని, బకాయిలను వెంటనే చెల్లించి కూలీలను ఆదుకోవాలని ఆయన కోరారు. ఉపాధి కూలీలకు పనిదినాలు పెంచి, బకాయిలు చెల్లించకపోతే ఆందోళన చేపడతామని హెచ్చరించారు. జిల్లాలో ఇటీవల కురిసిన వర్షాలకు ఆకుమడులు దెబ్బతిని రైతులు నష్టపోయారని, వారికి నష్ట పరిహారం చెల్లించాలని ఆయన కోరారు. 825 ఎకరాల్లో ఆకుమడులు దెబ్బతిని, 2,662 మంది రైతులు నష్టపోయారని చెప్పారు. నష్టపోయిన రైతులకు అవసరమైన వరి విత్తనాలు ఉచితంగా పంపిణీచేయాలని, రైతులకు పంట రుణాలు మంజూరు చేయాలని ఆయన కోరారు. అర్హులైన కౌలురైతులకు పంట రుణ సౌకర్యం కల్పించాల న్నారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, డి.వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

మూతపడిన పరిశ్రమలను తెరిపించండి

- వ్యవసాయ కార్మిక సంఘం నేత వెంకన్న డిమాండ్

దేవరాపల్లి: కొత్త పరిశ్రమలు ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నామని పదే పదే ప్రకటనలు చేస్తున్న అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ ముందుగా మూతపడిన పరిశ్రమలను తెరిపించి, మాట నిలబెట్టుకోవాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.వెంకన్న డిమాండ్ చేశారు. శనివారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా 13 సహకార చక్కెర కర్మాగారాలు ఉన్నాయని, వీటిలో గోవాడ మినహా మిగిలినవన్నీ మూతపడ్డాయన్నారు. ఈ కార్మాగారాల్లో మెజార్టీ ఉత్తరాంధ్రలో ముఖ్యంగా అనకాపల్లి జిల్లాలోనే ఉన్నాయన్నారు. అనకాపల్లి పార్లమెంట్ పరిధిలో నాలుగు ఉన్నాయని, వీటిలో మూడు మూతపడ్డాయని చెప్పారు. మాటమాటికీ కొత్త పరిశ్రమలు ఏర్పాటు చేసి, వేలాది మందికి ఉపాధి కల్పిస్తామని ఎంపీ సీఎం రమేష్ ప్రకటించడం ఆనందదాయకమని, అయితే మూత పడిన పరిశ్రమలను పట్టించుకోక పోవడం అత్యంత దారుణమని తెలిపారు. మూతపడిన సుగర్ ఫ్యాక్టరీల పరిధిలో లక్షలాది మంది రైతులు, కార్మికులు, వ్యవసాయ కార్మికులు దుర్భర పరిస్థితులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపీ సీఎం రమేష్ పునరాలోచించి అనకాపల్లి ప్రాంత ప్రజలకు హాని చేసే పరిశ్రమల ఏర్పాటును విరమించుకుని, చక్కెర కర్మాగారాలను తెరిపించడంపై దృష్టి సారించాలని వెంకన్న కోరారు.

కౌలు రైతులకు సీసీఆర్‌సీ కార్డుల జారీకి దరఖాస్తులు

తుమ్మపాల : భూమిలేని కౌలు రైతులు, కౌలు చేసుకునే చిన్న సన్నకారు రైతులు, దేవదాయ భూమి సాగులు చేసే రైతులు గ్రామ పరిపాలన అధికారులను సంప్రదించి సాగుదారు పత్రం కొరకు దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బి.మోహనరావు తెలిపారు. భూయజమాని హక్కులకు ఎలాంటి నష్టం లేకుండా, వాస్తవ సాగుదారులకు ప్రభుత్వం అందించే వివిధ ప్రయోజనాలు చేకూర్చడానికి ప్రభుత్వం పంట సాగుదారుల హక్కుల చట్టం అమల్లోకి తీసుకువచ్చిందన్నారు. వ్యవసాయ శాఖ అందిస్తున్న విత్తనాలు, ఎరువులు, బ్యాంకుల నుంచి రుణాలు, పంటనష్ట పరిహారం వంటివన్నీ పొందాలంటే సి.సి.ఆర్.సి.కార్డు తప్పనిసరిగా పొందాలన్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన రైతులకు కూడా సాయం అందించే ప్రక్రియ పంట సాగు హక్కు పత్రం ద్వారా జరుగుతుందన్నారు. కేవలం 11 నెలల కాలానికి మాత్రమే అందించే ఈ పత్రంపై భూ యజమాని, ప్రతినిధి సాగుదారు, వీఆర్‌వో సంతకాలు చేస్తే సరిపోతుందన్నారు. దరఖాస్తుదారుకు మూడు రోజుల్లో పంట సాగు దారు హక్కు పత్రం లభిస్తుందన్నారు. జిల్లాలో 2024–25 సంవత్సరానికి 5,560 పంట సాగు హక్కు పత్రాల జారీ లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఇప్పటి వరకు 1,400 పంట సాగు హక్కు పత్రాలు జారీ చేయడం జరిగిందన్నారు.

పీఎం రాష్ట్రీయ బాల పురస్కారం దరఖాస్తు గడువు పెంపు

తుమ్మపాల : వివిధ రంగాల్లో ప్రతిభ కనబరుస్తున్న 5 ఏళ్ల పైబడి 18 సంవత్సరాలకు మించని వయస్సు ఉన్న (ఈ సంవత్సరం జులై 31 నాటికి) చిన్నారులు ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కారం -2025 అవార్డులకు దరఖాస్తులు చేసుకోవాలని ఏపీ ఎస్సీపీసీఆర్ సభ్యులు గొండు సీతారాం ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వ మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ సారధ్యంలో పురస్కారాలకు దరఖాస్తుల గడువును ఆగస్టు 31 వరకు పొడిగించినట్టు ఆయన తెలిపారు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభను కనపరుస్తున్న మనదేశ సంతతికి చెందిన బాలలు మాత్రమే అర్హులన్నారు. ఆసక్తి గల చిన్నారులకు www.awardr.gov.in నందు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అధిక సంఖ్యలో దరఖాస్తులు చేసుకునేందుకు విరివిగా బాలలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టేలా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ అన్ని జిల్లాల ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేసినట్టు ఆయన పేర్కొన్నారు.

దేవతలారా.. దీవించండి!


శిక్షా సప్తాహ్‌లో భాగంగా పర్యావరణ పరిక్షణపై అవగాహన కల్పిస్తూ బుచ్చెయ్యపేట మండలం కందిపూడి పాఠశాల ఆవరణలో వనదేవత అవతారంలో విద్యార్థులు

దేవదాయ భూముల ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి లోకనాథం డిమాండ్


విలేకరులతో మాట్లాడుతున్న లోకనాథం

అనకాపల్లి: స్థానిక పూల్‌బాగ్‌రోడ్డు (రాణిగారితోట) సమీపంలో ఉన్న సర్వే నెంబర్ 60 లోని 29.71 ఎకరాల శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థాన (అంబికా బాగ్) భూములను స్థానిక రాజకీయ నేతలు అండదండలతో ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని సీపీఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం విమర్శించారు. శనివారం ఆయన అనకాపల్లిలో మాట్లాడుతూ.. దేవదాయ శాఖ ఆధీనంలో 11 వందల కోట్లు విలువైన భూముల చుట్టూ కంచె వేసి సెక్యూరిటీని ఏర్పాటు చేసినా ప్రస్తుత ప్రజాప్రతినిధుల కుటుంబ సభ్యులు, అనుయాయులు కాజేసేందుకు యత్నించడం, అధికారులు చోద్యం చూడడం విడ్డూరంగా ఉందన్నారు. శనివారం ఉదయం కొంతమంది ప్రైవేటు వ్యక్తులు వచ్చి ఎండోమెంట్ బోర్డులను, కంచెను తొలగించి చదును చేస్తున్నా సాయంత్రం వరకు దేవదాయశాఖ అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. కూటమి ప్రభుత్వం భూ కబ్జాలపై, అవినీతిపై అసెంబ్లీలో పెద్ద ఎత్తున శ్వేత పత్రాలు విడుదల చేసిందనీ, సమావేశాలు ముగిసిన మరుక్షణమే కోట్లాది రూపాయల విలువైన దేవాలయం భూములపై అధికార పార్టీ అండదండలతో ఈ ఆక్రమణకు పాల్పడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. గతంలో కొణతాల రజిని, బొట్టేటి శ్రీనివాసరావు తదితర పేర్లతో ఈ భూములపై తమకు హక్కు ఉందని కోర్టుకెక్కి స్టే పేరుతో ఇవి తమ భూములేనని చెబుతున్నట్లుగా ఎండోమెంట్ అధికారులు వెల్లడిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు. నేడు ప్రైవేటు వ్యక్తులు వచ్చి పొక్లెయిన్లతో భూమిని చదును చేస్తుంటే అధికారులు పట్టించుకోకపోవడం అన్యాయమన్నారు.

'అవంతి' ఇక అటానమస్

మాకవరపాలెం: తామరం అవంతి ఇంజనీరింగ్ కళాశాలకు స్వయం ప్రతిపత్తి హోదా కల్పిస్తూ యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్(యూజీసీ) ఉత్తర్వులు ఇచ్చిందని కళాశాల చైర్మన్, మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు శనివారం తెలిపారు. ఈ కళాశాలను 1999లో స్థాపించి వేలాది మందికి విద్యావకాశాలను కల్పించామన్నారు. కళాశాల విద్యా ప్రమాణాలను గుర్తించి నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడేషన్ (ఎన్‌బీఏ) 2014లో గుర్తింపునిచ్చిందన్నారు. అలాగే 2023లో నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడేషన్ కౌన్సిల్ (ఎన్ఏఏసీ) కళాశాలలో సౌకర్యాలను పరిశీలించి ఏ + గ్రేడ్‌తో గుర్తించిందన్నారు. ఈ నేపథ్యంలో యూజీసీ పదేళ్లపాటు స్వయం ప్రతిపత్తి హోదాను కల్పించడం శుభ పరిణామమని ప్రిన్సిపాల్ మోహన్‌రావు తెలిపారు. అధ్యాపకులు, సిబ్బందికి వైస్ చైర్మన్ నందీప్, సెక్రటరీ ప్రియాంక, సీఈవో శ్రవణ్ శుభాకాంక్షలు తెలిపారు.

ఇంటర్నేషనల్ మ్యాథ్స్ ఒలింపియాడ్‌లో అద్విత్ సత్తా


చదరంగం ఆడుతున్న మైలపల్లి అద్విత్


పతకాలతో మైలపల్లి అద్విత్


పాయకరావుపేట: మండలంలో పాల్మన్‌పేటకు చెందిన అద్విత్ అంతర్జాతీయ మ్యాథ్స్ ఒలింపియాడ్‌లో ప్రతిభ కనబరిచాడు. మొదటి రౌండ్‌లో 48వ ర్యాంక్, రెండో రౌండ్‌లో 135వ ర్యాంకు సాధించి సత్తా చాటాడు. చదరంగం పోటీల్లోనూ జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరుస్తూ పలువురి మన్ననలు అందుకుంటున్నాడు. అద్విత్ ప్రస్తుతం రాజమండ్రి బోధి ఇంటర్నేషనల్ స్కూల్‌లో సెకండ్ క్లాస్ చదువుతున్నాడు. అద్విత్ తల్లి మాలతి రాజమండ్రిలో దంత వైద్యురాలిగా విధులు నిర్వహిస్తుండగా, తండ్రి మైలపల్లి అశోక్ చక్రవర్తి పాయకరావుపేట మండలంలో మత్స్యకార నాయకుడిగా పనిచేస్తున్నారు. పిన్న వయస్సులోనే మ్యాథ్స్ ఒలింపియాడ్, చదరంగం పోటీల్లో ప్రతిభ కనబరుసున్న అద్విత్‌ను పాఠశాల అధ్యాపకులు, పలువురు గ్రామ పెద్దలు అభినందించారు.

వ్యాపారుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి


జిల్లా చాంబర్ ఆఫ్ కామర్స్ కమిటీ సభ్యులను సత్కరిస్తున్న డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ కమిటీ సభ్యులు

అనకాపల్లి: వ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి జిల్లా చాంబర్ ఆఫ్ కామర్స్ కమిటీ సభ్యులు కృషి చేయాలని డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ అనకాపల్లి అధ్యక్షుడు పెతకం శెట్టి శివసత్యనారాయణ(జోసెఫ్) కోరారు.జిల్లా చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కొణతాల రాజేందర్, కార్యదర్శి కొత్తూరు లక్ష్మాజీ, కోశాధికారి ఉప్పల శ్రీనివాసరావులను స్థానిక వైఎంవీఏ హాల్‌లో శనివారం రాత్రి డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ సభ్యులు సత్కరించారు. ఈ సందర్భంగా శివసత్యనారాయణ(జోసెఫ్) మాట్లాడుతూ వ్యాపారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ కార్యదర్శి నాగు, కోశాధికారి మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

ఆరు కిలోల గంజాయి స్వాధీనం


నిందితులతో పోలీసులు

రోలుగుంట: మండలం బుచ్చింపేట శివారు ప్రాంతంలో శుక్రవారం ముగ్గురిని అరెస్టు చేసి, ఆరు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్టు స్థానిక ఎస్ఐ ఎల్.సురేష్ తెలిపారు. ముందుగా అందిన సమాచారం మేరకు దాడి చేసినట్టు ఆయన చెప్పారు. పట్టుబడిన ముగ్గురూ మాడుగుల మండలం కింతలికి చెందినవారేనని తెలిపారు. వారిని రిమాండ్‌కు తరలించినట్టు ఎస్ఐ చెప్పారు.

ట్రాక్టర్ బోల్తా పడి డ్రైవర్ మృతి


పొలంలో ప్రమాదానికి గురైన ట్రాక్టర్, (ఇన్‌సెట్) సన్యాసిపాత్రుడు మృతదేహం

కె.కోటపాడు: కింతాడ గ్రామంలోని పొలంలో శనివారం దమ్ము చేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తూ ట్రాక్టర్ బోల్తాపడి, ట్రాక్టర్ డ్రైవర్ బండారు శివ సన్యాసిపాత్రుడు(37) సంఘటనా స్థలంలో మృతిచెందాడు. గ్రామానికి చెందిన కొల్లి మరిడయ్య అనే రైతు పొలంలో వరినాట్లు వేసేందుకు ట్రాక్టర్‌తో దమ్ము చేస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. ట్రాక్టర్ బోల్తా పడడంతో దాని కింద చిక్కుకున్న సన్యాసిపాత్రుడు మృతి చెందినట్టు ఆయన సోదరుడు బెనర్జీ కె.కోటపాడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్టు ఎస్ఐ లక్ష్మీనారాయణ తెలిపారు.

క్లుప్తంగా

వెంకన్న ఆలయంలో ప్రత్యేక పూజలు



కశింకోట: స్థానిక వేంకటేశ్వరస్వామి ధ్యాన మందిరంలో స్వామికి శనివారం విశేష అలంకరణ చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. వజ్ర కవచం, పూల మాలలు, తులసీ మాలలతో అందంగా అలంకరించి విష్ణు సహస్ర నామార్చన చేశారు. ఆలయ అర్చకుడు రేజేటి శ్రీరామచరణాచార్యులు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

గరికపాటి నరసింహారావు ప్రవచనం రేపు

అనకాపల్లి: స్థానిక మెయిన్‌రోడ్డులో గల శ్రీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో అమ్మవారి ప్రతిష్ఠ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా ఈనెల 29న 'శ్రీ మాత్రే నమః' అనే అంశంపై మహా సహస్రావధాని డాక్టర్ గరికపాటి నరసింహారావు ప్రవచించనున్నారు. ఆలయంలో సాయంత్రం 6 గంటలకు ఈ కార్యక్రమం జరుగుతుందని ఆలయ ప్రతిష్ఠ శతజయంతి ఉత్సవాల చైర్మన్ కోరుకొండ బుచ్చిరాజు శనివారం తెలిపారు.

నేడు జై భీమ్ సేన జిల్లా కార్యవర్గ సమావేశం

అనకాపల్లి: జై భీమ్ సేన జిల్లా కార్యవర్గ సమావేశం ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు స్థానిక సీపీఐ కార్యాలయంలో నిర్వహించనున్నట్టు జిల్లా విజిలెన్స్ అండ్ మానటరింగ్ కమిటీ సభ్యుడు రేబాక మధుబాబు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాలో దళితులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించడంతో పాటు జై భీమ్ సేన జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు.

లీకైన పైప్‌లైన్ పరిశీలన



పైపు లైన్‌ను పరిశీలిస్తున్న రైల్వే అధికారులు

కశింకోట: స్థానిక రైల్వే స్టేషన్ వద్ద మంచినీటి పైపులైన్ లీక్ కావడంతో మంచినీటి సరఫరా నిలిచిపోయింది. సంపతిపురం వద్ద ఉన్న మంచినీటి ప్రాజెక్టు నుంచి కశింకోటలో ట్యాంక్‌లకు ఇక్కడి రైల్వే స్టేషన్ వద్ద పట్టాల దిగువ భాగం నుంచి పైపు లైన్ ద్వారా నీరు సరఫరా అవుతోంది. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా పైపులైన్ దెబ్బతిని నీరు లీకై పట్టాల పైకి కూడా రావడంతో రైల్వే అధికారులు శనివారం పరిశీలించారు. పైపులైన్ లీక్ కాకుండా తక్షణమే మరమ్మతులు చేపట్టాలని సంపతిపురం మంచినీటి సరఫరా ప్రాజెక్టు అధికారులకు సూచించారు.

బెల్లం ధరలు



అనకాపల్లి మార్కెట్‌కు శనివారం 15 బెల్లం దిమ్మలు వచ్చాయి.

దిమ్మల రకం	కనిష్ట ధర	గరిష్ట ధర
మొదటి రకం	--	--
రెండో రకం	--	--
మూడోరకం	3,300	3,600

అనకాపల్లి సినిమాలు

డెడ్‌పూల్ వుల్వరీన్	:	రాజా
కల్కి 2898ఏడీ	:	సత్యనారాయణ స్క్రీన్-1
డెడ్‌పూల్ వుల్వరీన్ 3డీ తెలుగు	:	సత్యనారాయణ స్క్రీన్-2
రాయన్	:	పర్తిసాయి
డార్లింగ్	:	షిర్డిసాయి
పురుషోత్తముడు	:	వెంకటేశ్వర
రామ్ ఎన్ఆర్ఐ	:	శ్రీసత్య
ఆపరేషన్ రావన్	:	రామచంద్ర

రక్త నిల్వలు

అనకాపల్లి: ఎన్టీఆర్ వైద్యాలయ రక్తనిధి కేంద్రంలో 63 యూనిట్ల రక్తం నిల్వ ఉంది. ఎ పాజిటివ్-10 యూనిట్లు, బి పాజిటివ్-21 యూనిట్లు, ఒ పాజిటివ్-30 యూనిట్లు, ఏబీ పాజిటివ్-2 యూనిట్లు శుద్ధి చేసిన రక్తం నిల్వఉంది. అవసరమైన వారు వైద్యాలయం బ్లడ్‌బ్యాంకు టెక్నీషియన్ యు.లోకేష్ (ఫోన్ నంబర్ 9703619706)ను సంప్రదించవచ్చు.

గ్యాస్ సమాచారం

అనకాపల్లి: ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ ద్వారా శనివారం 358 మంది గ్యాస్ బుక్ చేసుకున్నారు. గతంలో బుక్ చేసుకున్న వారిలో 306 మందికి సిలిండర్లు సరఫరా చేశారు. వివరాలకు ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ (ఫోన్ నంబర్ 08924223595)ని సంప్రదించవచ్చు.

మళ్లీ 'లంపీ స్కిన్' ముప్పు !

- తాజా హెచ్చరికలతో అధికారులు అప్రమత్తం
- వ్యాధి ప్రబలకుండా చర్యలు
- ఆవులకు 70 శాతం వ్యాక్సినేషన్ పూర్తి
- అనకాపల్లి మండలంలో కనిపించని లక్షణాలు



వ్యాధి సోకిన ఆవుదూడ (ఫైల్)



ఆవులకు వ్యాక్సిన్ వేస్తున్న వైద్యులు

తుమ్మపాల: పశువులపై మూడేళ్లుగా లంపీ స్కిన్ వ్యాధి పంజా విసురుతోంది. అప్పుడప్పుడు ప్రాణాంతంగా మారుతోంది. విదేశాల నుంచి వ్యాపించి మన దేశంలో కూడా విస్తరించి పశువులకు పెనుప్రమాదంగా మారింది. తాజాగా మళ్లీ లంపీ స్కిన్ పశువులకు వ్యాపిస్తుందనే సమాచారంతో పశుసంవర్ధక శాఖ అప్రమత్తమైంది. తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పాడి రైతులను అధికారులు అప్రమత్తం చేయడమే కాకుండా.. నివారణ చర్యలు చేపట్టారు. ఈ నెల 20 నుంచి పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో టీకాలు వేస్తున్నారు. మండలంలో ఆరు వేలకు పైగా ఆవులు ఉన్నాయి. వీటిలో 75 శాతం అంటే 4,500 ఆవులకు వ్యాక్సిన్ పూర్తిచేశారు. మిగిలిన ఆవులకు కూడా త్వరితగతిన వ్యాక్సినేషన్ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. మండలంలో పశువులకు ఈ వ్యాధి లక్షణాలు కనిపించలేదని, ముందు జాగ్రత్త చర్యగా టీకాలు వేస్తున్నామని అధికారులు తెలిపారు.

వ్యాధి వ్యాప్తి ఇలా.. కనిపించే లక్షణాలు

లంపీస్కిన్ వైరస్ ఎక్కువగా ఆవులకు సోకుతుంది. ఈ వైరస్ ఉత్తర భారత రాష్ట్రాల్లో ఎక్కువగా ఉంది. ఈ రాష్ట్రాల్లో లంప్కీ స్కిన్ వైరస్‌తో పశువులు చాలానే చనిపోయాయి.

ఈ వైరస్ దోమలు, ఈగల ద్వారా పశువులకు సోకుతోంది. దోమలు, ఈగల మందులను పశువులను ఉంచే ప్రాంతాల్లో పిచికారీ చేయడంతో పాటు రాత్రి సమయంలో పొగ ఏర్పాటు చేయాలి. దీంతో పశువులు దోమలు, ఈగల బారిన పడకుండా చూడవచ్చు. ఈ వ్యాధి సోకిన పశువుల శరీరంపై గుండ్రటి బొడుపులు ఏర్పడతాయి. జ్వరం, కాళ్ల వాపులు వస్తాయి. కళ్ల నుంచి నీరు కారుతుంది. సరిగ్గా మేత మేయవు. 10 లీటర్ల పాలు ఇచ్చే పశువులు 4 నుంచి 5 లీటర్లు మాత్రమే ఇస్తాయి. పశువులు బలహీనంగా, అలసటగా కనిపిస్తాయి.కొన్ని పశువులు ఆహారం తీసుకోవు, మరికొన్ని తక్కువగా తీసుకుంటాయి.

ప్రమాదకరం



ఈ వ్యాధి పశువులకు ప్రమాదకరం. సరైన జాగ్రత్తలు తీసుకుంటే వ్యాధిని నివారించవచ్చు. ప్రభుత్వం ద్వారా అందిస్తున్న గోట్ పాక్స్ వైరస్ వ్యాక్సిన్ వినియోగిస్తే, ఈ వ్యాధి నుంచి పశువులను కాపాడుకోవచ్చు. ప్రతి రైతు పశువైద్యాధికారుల సలహాలు పాటించి తమ పశువులను ఆరోగ్యంగా ఉంచుకోవాలి. ఈ నెల 20వ తేదీ నుంచి పశువుల కోసం ముద్దచర్మ వ్యాధి నివారణ వ్యాక్సిన్ వేస్తున్నాం.

–డాక్టర్ అనిల్‌కుమార్, పశువైద్యాధికారి, అనకాపల్లి మండలం

అబ్దుల్‌కలాంకు ఘన నివాళి



అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ద్వారపురెడ్డి పరమేశ్వరరావు

అనకాపల్లి: అబ్దుల్ కలాం ఆశయసాధనకు యువత కృషి చేయాలని ఉత్తరాంధ్ర చర్చావేదిక ప్రతినిధి బుద్ధ రాజేష్ అన్నారు. మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం 9వ వర్ధంతి సందర్భంగా స్థానిక గవరపాలెం కరెంట్ కార్యాలయం వద్ద ఆయన చిత్రపటానికి శనివారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన కలాం జీవిత చరిత్ర గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వేదిక సభ్యులు మళ్లరామ్ బుజ్జి, పచ్చికూర రాము, దాడి బుజ్జి తదితరులు పాల్గొన్నారు. స్థానిక రింగ్‌రోడ్డులో అబ్దుల్ కలాం విగ్రహానికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు ద్వారపరెడ్డి పరమేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కొండబాబు, నాగేశ్వరరావు, కర్రి.రామకృష్ణ, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

కుష్టువ్యాధిగ్రస్తులకు ఎండీటీ మాత్రలు



గుల్లేపల్లిలో వ్యాధి లక్షణాలపై అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారి తరణి

కె.కోటపాడు: కనురెప్పలు మూతపడిపోవడం, ముక్కు దిబ్బడ, ముక్కు వెంబడి రక్తం కారడం వంటి కుష్టు లక్షణాలు ఉంటే ఎండీటీ మాత్రలు ఉచితంగా ఇవ్వనున్నట్లు వైద్యాధికారి తరణి తెలిపారు. శనివారం గుల్లేపల్లిలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్య కార్యకర్తలు వచ్చే నెల 2వ తేదీ వరకు ఇంటింటికి వచ్చే సమయంలో కుష్టువ్యాధి నిర్ధారిత పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. శరీరంపై రాగి రంగు మచ్చలు, కనురెప్పలు, కనుబొమ్మలపై వెంట్రుకలు రాలిపోయే సమస్య ఉన్నవారు వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. వ్యాధి ముందస్తుగా గుర్తిస్తే అంగవైకల్య సమస్య రాకుండా చర్యలు తీసుకోవచ్చన్నారు. హెల్త్ అసిస్టెంట్ డి.ఎస్.ఎన్.రాజు, ఎం.ఎల్.హెచ్.పి.పావని, ఏఎన్ఎం లక్ష్మి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

50 పింఛన్లు తగ్గకుండా మ్యాపింగ్



సూచనలు చేస్తున్న ఎంపీడీవో రాంబాబు



మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి నాగలక్ష్మి

కె.కోటపాడు: మండలంలో 10,945 పింఛన్లకుగాను గ్రామస్థాయిలో నియమించిన 183 మంది ఉద్యోగులు కనీసం 50 పింఛన్లకు తగ్గకుండా మ్యాపింగ్ చేసుకోవాలని మండల ప్రత్యేకాధికారి నాగలక్ష్మి తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఆమె మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందితో సమీక్షించారు. మండలంలోని 22 గ్రామ సచివాలయాల్లో వచ్చే నెల ఒకటిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల శత శాతం పంపిణీకి చర్యలు తీసుకోవాలన్నారు. ఈవోపీఆర్డీ ప్రసాద్, ఎంఈవోలు సత్యనారాయణ, డీపీడీ ప్రసాద్, ఏపీఎం వెంకటలక్ష్మి, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ అల్లు శ్వేత, హౌసింగ్ ఏఈ నాయుడు, బాలాజీ అప్పారావు పాల్గొన్నారు.

నాతవరం: పింఛన్ల పంపిణీ రెండు రోజుల వ్యవధిలోనే పూర్తి చేయాలని ఎంపీడీవో జాగరపు రాంబాబు తెలిపారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయ ఉద్యోగులు పంచాయతీ కార్యదర్శులతో అత్యవసర సమావేశం నిర్వహించారు. వచ్చే నెల ఒకటిన 99 శాతం పింఛన్లు పంపిణీ చేయాలన్నారు. ఎవ్వరైన మిగిలిపోతే మరుసటి రోజున అందజేయాలన్నారు. ఎక్కువ రోజులు గడువు ఉండదన్న విషయాన్ని ముందుగా పింఛన్లదారులకు వివరించాలన్నారు. గ్రామాల్లో పారిశుధ్య పనులపై పంచాయతీ కార్యదర్శులు దృష్టి సారించాలన్నారు. తాగునీటి వనరుల క్లోరినేషన్ చేయాలన్నారు.

బాలికలు చదువుల్లో రాణించాలి



అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎస్ఐ ప్రసాదరావు

మునగపాక : బాలికలు చదువుకునే వయస్సులో జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్ఐ పి.ప్రసాదరావు కోరారు. మండలంలోని గణపర్తి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో శనివారం పోస్కో చట్టం అలాగే ఆడపిల్లలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. బాలికలు ఇష్టపడి కష్టపడి చదువుకోవాలన్నారు. బాల్య వివాహాలకు దూరంగా ఉండాలన్నారు. ఆరోగ్యకరంగా ఉండేందుకు పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలన్నారు. ఎక్కడైనా బాలికలకు ఇబ్బందులు ఉన్నట్టయితే తన దృష్టికి తీసుకురావాలన్నారు. హైస్కూల్ ఉపాధ్యాయులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

విద్యార్థులకు పాఠ్య పుస్తకాల పంపిణీ



విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందిస్తున్న నాయకులు

పాయకరావుపేట : పట్టణంలో గల సమయమంతుల రెడ్డి గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో శనివారం ఇంటర్ చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలు అందజేసినట్టు కళాశాల ప్రిన్సిపాల్ ఎం.రవిశంకర్ నాయక్ తెలిపారు. మండల టీడీపీ అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు, కూటమి కార్యకర్తలు, నాయకులు సమక్షంలో ఇంటర్ విద్యార్థినీ విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు.

'ఆధార్' అప్‌టుడేట్ తప్పని సరి

అనకాపల్లి: దేశపౌరులందరూ తప్పని సరిగా ఆధార్‌కార్డు కలిగి ఉండాలని సీడీపీవో ప్రభావతి అన్నారు. స్థానిక 7వ సచివాలయం ఆవరణలో నిర్వహిస్తున్న ఆధార్‌క్యాంపును శనివారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆధార్ అప్‌టుడేట్ తప్పని సరిగా చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం డేటాప్రాసెసింగ్ కార్యదర్శి ఎస్.అపర్ణపట్నాయక్, సచివాలయం మహిళా సంరక్ష కార్యదర్శి ముత్తా శ్రీలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ రిపేర్‌లో శిక్షణ



శిక్షణ ఇస్తున్న సంస్థ ఉద్యోగులు

అనకాపల్లి: స్థానిక పూడిమడక రహదారిలో భారతీయ స్టేట్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో శనివారం సెల్‌ఫోన్ రిపేర్‌లో ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ బి.విజయకుమార్ మాట్లాడుతూ గ్రామీణ నిరుద్యోగ యువతీ యువకులకు ఉచితంగా శిక్షణ ఇవ్వడంతో పాటు, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్టు చెప్పారు.

రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి చర్యలు

సాక్షి ఎఫెక్ట్..



చిన్నబాబుకాలనీలో రహదారిని పరిశీలిస్తున్న ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ నాగేశ్వరరావు, సర్పంచ్ తట్టపెంటయ్య నాయుడు

అనకాపల్లి: మండలంలో తుమ్మపాల పంచాయతీ పరిధి చిన్నబాబు కాలనీ, తుమ్మపాలలోని ప్రమీలానగర్‌లో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణ పనులను త్వరలో ప్రారంభించనున్నట్టు ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ ఎ.నాగేశ్వరరావు, ఏఈ శ్రీనివాసరావు, సర్పంచ్ తట్ట పెంటయ్యనాయుడు చెప్పారు. రహదారులు ఛిద్రం .. వాహనదారులూ జర భద్రం అనే శీర్షికన శనివారం 'సాక్షి'లో ప్రచురించిన కథనానికి వారు స్పందించి, ఆయా ప్రాంతాల్లో పర్యటించారు. ఈ రెండు పనులకు సుమారు రూ.18 లక్షల ఖర్చు అవుతాయని అంచనా వేశారు. త్వరలో పనులు ప్రారంభించనున్నట్టు ఈ సందర్భంగా వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చదరం నాగేశ్వరరావు, వార్డు మెంబర్లు తర సత్యారావు, పీలా విశ్వేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి



వెదురుపర్తి హైస్కూలులో మొక్కలతో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు



డీపీఎన్ జెడ్పీ హైస్కూల్‌లో మొక్కలు నాటుతున్న హెచ్‌ఎం అప్పారావు

కశింకోట: పర్యావరణ పరిరక్షణకు అందరూ మొక్కలు నాటి, వాటిని పరిరక్షించాలని పలువురు వక్తలు తెలిపారు. శిక్షా సప్తాహ కార్యక్రమంలో భాగంగా స్థానిక డీపీఎన్ జెడ్పీ హైస్కూలు, బాలికల హైస్కూల్, వెదురుపర్తి హైస్కూల్, సోమవరం స్కూల్‌లో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. స్పందించే హృదయం సంస్థ సహకారంతో డీపీఎన్ హైస్కూల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఈవో-2 కె.ఎస్.ఎన్.మూర్తి, హెచ్‌ఎం ఎం.వి.ఆర్.అప్పారావు, స్పందించే హృదయం సంస్థ చైర్మన్ తమ్మిరాజు పాల్గొన్నారు. వెదురుపర్తిలో జరిగిన కార్యక్రమంలో తమ్మిరాజు, వెదురుపర్తి, కశింకోట హైస్కూళ్ల హెచ్‌ఎంలు జి.వి.కె.ఆచారి, ఎం.ఎస్. స్వర్ణకుమారి, ఎంఈవో మూర్తి, సంస్థ సభ్యులు ఎ.తాయారమ్మ, ఎ.వి.ఎన్ మూర్తి, ఎ.నాగేశ్వరరావు, బి.చిన్నారావు తదితరులు పాల్గొన్నారు. సోమవరంలో మాజీ సర్పంచ్ గొంతిన శ్రీనివాసరావు మొక్కలు సమకూర్చారు.హెచ్‌ఎం పి.వి.ఆర్. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వరి నారుమడులను సంరక్షించుకోవాలి



మాట్లాడుతున్న ఏడీఆర్ ముకుందరావు

అనకాపల్లి: అధిక వర్షాలు కురిసినందున వరినారుమడులను సంరక్షించుకోవాలని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం ఏడీఆర్ డాక్టర్ ముకుందరావు తెలిపారు. స్థానిక ఆర్ఏఆర్ఎస్ కార్యాలయంలో శనివారం టి అండ్ వి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 19 నుంచి జిల్లాలో విస్తృతంగా వర్షాలు కురిశాయని, పలు మండలాల్లో అధిక వర్షపాతం నమోదైందని చెప్పారు. జూన్, జూలై మాసాల్లో సాధారణ వర్షపాతం 272 మిల్లీమీటర్లు కాగా. ఇప్పుడు 412 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్టు తెలిపారు. జిల్లాలో నారుమడి దశలో ఉన్నవరి పొలాలు నీటిమునిగాయని, అవకాశం ఉన్నచోట వర్షపునీరు తొలగించాలని ఆయన సూచించారు. 5 సెంట్లు నారుమడికి ఒక కిలో యూరియా, కిలో పొటాష్ వేయాలన్నారు. జిల్లా వ్యవసాయశాఖ అధికార ప్రతినిధి పి.శ్రీధర్‌రావు మాట్లాడుతూ నారుమళ్లు పూర్తిగా మునిగి వారం రోజులు దాటితే నారుచనిపోయే అవకాశముందని చెప్పారు. మళ్లీ నారుమడులు వేసుకునే రైతులకు అవసరమైన విత్తనాలను అందుబాటులో ఉంచేందుకు ఏర్పాట్లు చేయనున్నట్టు చెప్పారు. ఈ సమావేశంలో శాస్త్రవేత్తలు పి.వి.కె.జగన్నాథరావు, ఆదిలక్ష్మి, కె.వి.రమణమూర్తి, డి.ఉమామహేశ్వరరావు, ఎం.విశాలాక్షి తదితరులు పాల్గొన్నారు.

30న ఆలయ భూములకు వేలం

రాంబిల్లి (యలమంచిలి): మండలంలో హరిపురం పంచాయతీ రెవెన్యూలో ధారపాలెం గ్రామంలో ఉన్న ఉమా ధర్మలింగేశ్వరస్వామి వారి దేవాలయానికి చెందిన 7.12 ఎకరాల భూమిని ఈ నెల 30వతేదీన హరిపురం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద కౌలుకు తీసుకొనుటకు బహిరంగ వేలం ప్రకటన నిర్వహించడం జరుగుతుందని దేవదాయశాఖ అధికారి ఈవో టి.సాంబశివరావు శనివారం సాయంత్రం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ వేలం పాటలో పాల్గొనే వారు సంబంధిత గ్రామాధికారుల నుంచి సాల్వెన్సీ సర్టిఫికేట్ తీసుకోవాలని, అలాగే పాటలో పాల్గొనేవారు ధరావత్తు 5వేలు రూపాయలు చెల్లించాలని ఆయన తెలిపారు.

మదుములు శిథిలం... సాగునీరు నిష్ఫలం



పెంటకోట కాలువకు దోర్‌లు లేని మదుము



గోపాలపట్నం కాలువకు మదుములు లేని దుస్థితి

పాయకరావుపేట : మండలంలో గల ఆయా గ్రామాల పరిధిలో గల రైతులకు సారు నీరు అందించే సాగునీరు కాలువలకు ముఖద్వారం వద్ద మదుములు లేకపోవడం, మదుములకు తలుపులు లేకపోవడం వల్ల సాగునీటి సరఫరాకు రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండలంలో సుమారు 20 వేల ఎకరాల్లో రైతులు పంటలు పండిస్తున్నారు. తాండవ రిజర్వాయర్ నుంచి తాండవనది ద్వారా సరఫరా జరిగే సారునీరే రైతుల ఆధారం. తాండవ రిజర్వాయర్‌కు తాండవ సుగర్ ఫ్యాక్టరీ వద్ద భూమి కాలువ ముఖద్వారం వద్ద భూమి ఆనకట్ట ద్వారా సుమారు 8 వేల ఎకరాలకు సాగునీరు సరఫరా అగుతుంది. అదే విధంగా పాయకరావుపేట పట్టణ పరిధిలో గల ముఠా కాలువ ముఖద్వారం వద్ద నిర్మించిన ముఠా ఆనకట్ట వలన మరో 12 వేల ఎకరాలకు సాగునీరు సరఫరా జరుగుతుంది. భూమి ఆనకట్ట ద్వారా పాయకరావుపేట, అరట్లకోట, పిఎల్‌పురం, నామవరం, గుంటపల్లి, నక్కపల్లి, మండలంలో గల ఉద్దండపురం, దేవవరం, గొడిచెర్ల తదితర గ్రామాల రైతులకు సాగునీరు సరఫరా జరుగుతుంది. ముఠా ఆనకట్ట ద్వారా మంగవరం, గోపాలపట్నం, శ్రీరాంపురం, సత్యవరం, మాసాహేబుపేట, రామభద్రపురం, కేశవరం, రాజవరం, పెంటకోట తదితర గ్రామాల రైతులకు సాగునీరు సరఫరా జరుగుతుంది. మండలంలో రైతులు వరి, అరటి, కొబ్బరి, పామాయిల్ తదితర పంటలు పండిస్తున్నారు. కానీ తాండవ నది ద్వారా విడుదలయ్యే సాగునీరు సక్రమంగా సరఫరా కావడం లేదని పలువురు రైతులు నిరాశ వ్యక్తం చేస్తున్నారు. ఆయా గ్రామాలకు చెందిన పంట పొలాలకు నీరు సరఫరా జరిగే సాగునీటి కాలువలు ముఖద్వారాలు ఎన్నో సంవత్సరాలుగా శిథిలమైవున్నవి. అదే విధంగా మదుములకు తలుపులు లేకపోవడం వల్ల సాగునీరు వృథాగా సముద్రంలోనికి పోతుందని పలువురు రైతులు వాపోతున్నారు. అదే విధంగా సకాలంలో సాగునీరు పంటలకు పెట్టుకోవడానికి పంట కాలువలు కు మదుములు, దోర్‌లు లేకపోవడం వలన రైతులు ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి మండలంలో గల పంట కాలువలకు మదుములు, దోర్‌లు ఏర్పాటు చేయాలని పలువురు రైతులు కోరుతున్నారు. ఈ విషయమై నీటి పారుదల శాఖ ఏఈ కె.శ్రీరామమూర్తిని సంప్రదించగా మండలంలో గల పెదరాంభద్రపురం, శ్రీరాంపురం, కేశవరం, మాసాహేబుపేట, గోపాలపట్నం, పెంటకోట, రాజగోపాలపురం, గుంటపల్లి తదితర గ్రామాలకు చెందిన పంట పొలాల కాలువలకు అర్జంట్ మరామత్తులు చేయడం కోసం, మదుములు, దోర్‌లు ఏర్పాటు కోసం 29 పనులకు 34 లక్షల రూపాయలతో ప్రతిపాదనలు తయారు చేసి ఉన్నతాధికారులకు పంపించడం జరిగిందన్నారు. ఆదేశాలు విడుదలైతే పనులు చేపట్టడం జరుగుతుందన్నారు.

ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ ఎన్నిక



ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ

నర్సీపట్నం: జిల్లా ప్రెసిడెంట్ జి.గీతాకృష్ణ సమక్షంలో ఎస్ఎఫ్ఐ నర్సీపట్నం డివిజన్ నూతన కమిటీని శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వై.జనార్దన్‌రావు, ప్రధాన కార్యదర్శిగా రాయుడు, ఉపాధ్యక్షులుగా జ్ఞానేష్, కిరణ, సాయి, దుర్గ, వికాస్, సహాయ కార్యదర్శులుగా మను, భూషణ్, శివ, మోహన్, దుర్గ, సభ్యులుగా చంటి, జై.కృష్ణ, ప్రసాద్, గణేష్, రాము, వరహాలు, రవి, స్వామి, శేఖర్, శ్రీను, లవరాజు, మహేంద్ర, డేవిడ్ ఎన్నికయ్యారు. జిల్లా ప్రెసిడెంట్ మాట్లాడుతూ నూతన కమిటీ విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాటం చేయాలన్నారు. విద్యార్థుల్లో శాస్త్రీయ, సామాజిక చైతన్యాన్ని కల్పించాలన్నారు.